# కాటు



దాట్ల నారాయణమూర్తి రాజు

గోడగడియారం చేసే శబ్దం తప్ప గదంతా నిశ్శబ్దంగా వుంది. గదిలో నైట్ బల్బ్ వెలుతురు తప్ప బైటంతా చీకటిగా వుంది. ఆ గదిలో గోడవారగా వున్న టేబిల్‌మీద లైటుదగ్గర కుర్చీ మీద కూర్చుని, ఏదో రాస్తున్న చంప కళ్ళల్లో లేత తడి మసకమసకగా మెరుస్తోంది

సగం వరకూ రాసిన వుత్తరాన్ని మరోసారి చదువుకుని టేబిల్‌మీదున్న ఫోటోవైపు చూసింది చంప

ఒక్కసారి గడిచిన ఆర్నెల్ల జ్ఞాపకాలూ జ్ఞాపకానికొచ్చాయి, టేబిల్ మీదున్న ఫోటోని చూడటానికి ఇష్టంలేక కామోసు టేబిల్‌లైటు ఆపేసి భారంగా మంచమ్మీద వోర్లాపడిపోయింది.

నిద్ర రాదు.

చీకట్లో రెండుగంటల నిశ్శబ్దం. ఆ సమయంలో ఆ అమ్మాయి గుండెలమీ గుద్దినట్టుగా ఉలిక్కిపడింది. ఏవ జ్ఞాపకాలు వరసగా, వరసగా గుండె సూదులు గుచ్చుతున్నట్టుగా వున్నాయి గబగబా లేచి టేబిల్ సొరుగు తీ మూడు స్లీపింగ్ టేబ్లెట్స్ తీసి అ వాటుగా వేసుకుంది. అయినా అవి ప చెయ్యడానికి కొంత సమయం కావాలి చికాగ్గా వుంది. ఏదో బాధ మళ్ళీ లైటు వేసింది. టేబిల్‌కి ఆనుకునివున్న గోడమీద పిల్లల బొమ్మల కేలండర్

ఆ పిల్లలిద్దరూ తనవైపు చూ నవ్వుతున్నట్టు ఆ పిల్లలిద్దరూ బాగ న్నారు. అం గా, ఆరోగ్యంగ ప్రపంచంలో ఏ బాధా లేని ఆనందంగ వున్నారు. అలా ఆ బొమ్మలవేపు చూ

వెక్కి-వెక్కి ఏడ్చింది. అలా ఎంతసేపు ఏడ్చిందో తెలీదు. టేబిల్‌మీదున్న డైరీ తెరిచింది. తెరవగానే తను డైరీలో రాసుకున్న జ్ఞాపకాలు ఒక్కొక్కటీ ఒక్కొక్క పూబిలోకి తోసేస్తున్నట్టుగా వున్నాయి.

## డిసెంబర్ 26, 1979

శ్రీపతి ఇవేళ కల్సాడు. శ్రీపతి కనబడగానే తా నెందుకంత ఆనంద పడుతుంది. అతన్ని చూడాలని, అతనితో మాట్లాడాలని. ఏవిటి. ఇందా వారం రోజులుకూడా కాలేదు. తను అతన్ని ప్రేమిస్తోందా. ఏమో. నిన్నరాత్రి అతని గురించే ఆలోచిస్తూ నిద్రలేకుండా గడిపింది. అతను తనతోనే అలా వుంటాడా? లేకపోతే అమ్మాయిలందరి తోనూ అలాగ వుంటాడా. ఏమో. అతని దగ్గరకు అంతమంది అమ్మాయి లెందు కొస్తారు. సరదాగా మాట్లాడుతాడనా? మయూరీ హోటల్లో కూర్చున్నపుడు తన కళ్ళవేపు ఎందుకలా చూసాడు? అబ్బా! అపుడు తనకెంత సిగ్గేసిందో బాబూ. తనని నెల్రోజుల్నించీ లాసన్స్‌బే కాల నీలో చూస్తున్నాడట. అక్కడే అతని 'రూమ్'ట. చాలామంది బెంగాళీ అమ్మా యిలు నాకు స్నేహితులున్నారు. కానీ మీలాంటి అందం నే నెక్కడా చూడ లేదన్నాడు నిజమేనా? తను అందంగా వుంటుందా. "మీ కళ్ళు బావుంటాయి పెద్దపెద్ద కళ్ళున్న అమ్మాయిలంటే నా కిష్టం. కానీ.... మీ కళ్ళే.... కావు ... మీ రంటే.... నా కిష్టం...." అన్నాడు.

## డిసెంబర్ 28

సరిగ్గా సాయంత్రం ఐదుగంటలకు రామకృష్ణా బీచ్‌లో వుండమన్నాను. తను వెళ్ళేసరికి, విలబడి తన కోసమే చూస్తున్నాడు. తను వెళ్ళగానే అతనలా కనబడేసరికి ఎంత ఆనందవేసిందో. బ్రౌన్‌కలర్ చెక్స్‌షర్ట్ ఇన్‌షర్ట్ చేసి గాగుల్స్, హైహీల్స్‌లో ఎంత బాగు న్నాడు. స్మాల్ బియర్డ్ అంటే తనకెంత ఇష్టమో. అచ్చు తన కేవైతే ఇష్టమో అవన్నీ వున్నాయి.

పక్క-పక్కనే కూర్చున్నాం. దూరంగా కూర్చుందా మనుకున్నాను. కానీ 'నా ప్రక్కన కూర్చోడానికి మీ కేమైనా అభ్యంతరమా' అన్నాడు. లేదని ఎలా చెప్పను. పక్కన కూర్చున్నాను.

మొట్టమొదటి మాటగా "మీరు బాగున్నారు.... మీ శారీ.... ఐ లైకిట్ వెరీమచ్.... ఎస్పెషల్లీ లైట్ బ్లూ ...." ఎన్ని జోకులు చెప్పాడో.... నవ్వుతున్నపుడు అందమైనవాళ్ళ నవ్వు అందంగానే వుంటుందని ఇప్పుడే తెల్సిందన్నాడు. ఆ తర్వాత తన ఫామిలీ గురించి చెప్పేడు. అట్నించి తన స్వంత విషయాలు. తను ఎవర్ని పెళ్ళిచేసుకున్నా ఎవరూ ఏమీ అనరట ... అంచేతే చాలా రోజుల్నించి తనకు నచ్చిన అమ్మాయి గురించి ఎదురుచూస్తున్నాడుట.

'అమ్మాయి దొరికిందా' ఎంత గాఠ రాగా అడిగింది తను. తయ్చుకొంటుంటే ఇప్పుడు సిగ్గువేస్తోంది.

"ఇంకెవరు మీరే." ఎప్పుడు పట్టుకున్నాడో తన చేతుల్ని పట్టుకొన్నాడు. మగవాళ్ళ చేతులు గరుకుగా వుంటాయని విన్నది తను. కానీ అతని కరచేతులు మెత్తగా అమ్మాయి చేతుల్లాగే వున్నాయి.

చాలా సేపయాక—

"ఐ లవ్ యూ చంప.. " అన్నాడు. అప్పుడే చీకటిపడుతోంది. అందరూ ఇళ్ళకు వెళిపోతున్నారు.

"పోదాం. లేటయిపోయింది" అన్నది తను.

"మరి... " అతను చేసిన పనుకి ఆశ్చర్యపోయింది. అయినా ఎంతో ఆనందం వేసింది.

తన పెదవుల్ని ఆనించి ముద్దుపెడుతున్నపుడు అతని వత్తుమీసాలు తన మూతికి తగిలినపుడు కితకితల్లా అప్పించింది. బస్టాపు వరకూ చెయ్యి పట్టుకొని నడిచేరు.

**జనవరి 3**

ఈ రోజు ఫోన్ చేసాడు. ఇవాళ ఎంతో ఆనందంగా, అందంగా, గమ్మత్తుగా మాట్లాడేడు. 'ఇవాళ నా బర్త్ డే. సిన్మాకెళ్తే బాగుంటుందని నే ననుకోవటంలో తప్పులేదు కదూ' అన్నాడు.

గీత్ థియేటర్‌కి రమ్మన్నాడు.

వచ్చేటప్పుడు నేవీబ్లూ చీర కట్టుకోమన్నాడు. ఆ చీరలో మీ రెంత అందంగా వుంటారో తెల్సా అన్నాడు నవ్వుతూ.

తను నవ్వింది.

'మీరు నవ్వకండి.... మీరు నవ్వితే పువ్వులు నవ్వినట్లుగా వుంటాయి. మీ నవ్వు చూస్తుంటే నాకు ఆకలివేయదు. నిద్రరాదు.. నిజం.. తెలుసా.. అందుకే ఇంకా చెప్పుకోలేని కారణాలున్నాయి.. అందుకే.. మీ రంటే నా కిష్టం..."

తనేం మాట్లాడుతుంది.

అంచేతే ఏం మాట్లాడలేదు.

"వింటున్నారా..." ఫోన్లోనే అడిగేడు.

"వూ(" అన్నాది ఫోన్లోనే.

"అందుకే మీ నవ్వన్నా....మీ వచ్చీరాని తెలుగుమాటలన్నా, మీ అంతంత వెడల్పాటి కళ్ళన్నా.. ఇంకా...."

"ఇంకా... "

"చెబితే మీరేం అనుకోరు గదా "

"చెప్పండి...."

"మీ ఎత్తైన బస్ట్ అన్నా నా కిష్టం...."

తనేం సమాధానం చెప్తుంది. "మరచిపోక వస్తారు కదూ...." ఫోన్ పెట్టేసాడు. తను గబుక్కున పరుగెత్తికెళ్ళి, నిలువుటద్దం చూసుకుంది. తన నవ్వు, కళ్ళు, మాటలాడేటప్పుడు పెదిమలు, బస్ట్.... తనొక్కసారి పైటతీసేసి అద్దంలో తన అందాల్ని చూసుకుంది గర్వంగా.

• • •

తను థియేటర్ దగ్గరి కెళ్ళేసరికి

కిళ్ళీకొట్టు దగ్గర ఎదురుచూస్తూ నిలుచున్నాడు శ్రీపతి. నేవీబ్లూ పేంటు, లైట్‌బ్లూ చెక్స్‌షర్టు.. 'స్మార్ట్‌గా' అనుకుంది తను.

టికెట్స్ తీసుకున్నాక, లోనికెళ్ళాక అతనడిగేడు.

“ఇందాక ఫోన్లో నే నన్న మాటలకు కోపంవచ్చి రారనుకున్నాను”.

తను నవ్వేసింది.

పిక్చరు ప్రారంభించేరు. లైట్లు ఆర్పేసారు. అప్పుడు అతని చేతులు సుతిమెత్తగా తన 'బస్ట్' మీద కదలాడితే తను వారించే ప్రయత్నం ఎందుకు చెయ్యలేదు.

**జనవరి 26**

ఉదయాన్నే ఫోన్ చేసాడు.

“నిన్న రాత్రి నాకు మొత్తం ఆరు కలలొచ్చాయి. ఆ ఆరు కలల్లో ఆరుగురమ్మాయిలు కనబడి కవ్వించేరు. ఆ అమ్మాయి లెవరో తెల్సా..”

“ఎవరు.” ఆశ్చర్యంగా, ఆందోళనగా అడిగింది తను.

“చంపని” తను నవ్వేసింది.

“ఈ మాటకు గొప్పగా, గర్వంగా మీ చెంపలు ఎరుపెక్కాయి మీరు మెల్లగా చల్లగా గాలి రువ్వినట్టు నవ్వుతున్నారు మాట మాటకూ నుదుట మీద పడే జుత్తుని తోసుకుంటూ.. ఇపుడు మీరు డెనిస్ రాబిన్స్ నవల చదువుతున్నారు ఇదయిపోయాక 'అమాస్య చంద్రుడు' సినిమాలో పాటలు వింటారు.. అవునా.”

కాదనలేదు, ఔననలేదు తను.

“ఇంతకీ అసలు విషయం చెప్పనా. మధ్యాహ్నం మనం సింహాచలం వెళ్తున్నాం మీరు రెండు గంటలకల్లా జగదంబా జంక్షనుకి వస్తారు. అక్కణ్ణించి మనం వెళ్తాం” ఫోన్ పెట్టేసాడు.

తను వెళ్ళేసరికి జగదంబా జంక్షను దగ్గర నిలబడ్డాడు.

“ఎంతసేపయింది వచ్చి.”

నా మాటలు వినలేదు శ్రీపతి.

నా చిలకాకుపచ్చ పట్టుచీర వేపు, జరీఅంచు వేపు చూస్తున్నాడు నా చేతిని తన చేతిలోకి తీసికొన్నాడు. చాలామంది చూస్తున్నారు. అయినా తను కాదనలేక పోయింది.


ఇద్దరం కల్సి సింహాచలం వెళ్ళాం.

అక్కడ కొండమీద 'చందన గెస్టుహౌసు తీసుకున్నాట్ట. అందులోకి తీసికెళ్ళాడు.

చుట్టూ సంపెంగ చెట్లు దూరంగా జలపాతాలు. పచ్చటి కొండలు. అనాస పనస మొక్కలు ఎండ పడి పుత్తడి మెరుపుల్లో సింహాచల ఆలయగోపురం.

తలుపు దగ్గరగా వేసి తనను గట్టిగా కౌగలించుకున్నాడు ఒళ్ళంతా ముద్దులు పెట్టుకున్నాడు. తనని చిన్నపిల్లలా వుండమన్నాడు తన కెంత సిగ్గేసిందో!

కళ్ళు మూసేసుకుని నవ్వింది. తన పెద వులమీద ముద్దుపెట్టుకుని తనని అతను ఆక్రమించుకున్న దృశ్యం తన జీవితంలో అతి మధురమైనది. ఈ రోజును తను మరచిపోగలదా!



## ఫిబ్రవరి 1

ఇవాళ 'భీమిలి' వెళ్దాం రమ్మన్నాడు ఫోన్‌చేసి. వెళ్ళలేదు తను.

## ఫిబ్రవరి 10

'జగదంబాలో ది పాపేట్, వెళ్దాం' అన్నాడు.

వెళ్ళలేదు తను.

సాయంత్రం మళ్ళీ ఫోన్ చేసాడు.

'నేనంటే ఇష్టంలేదా మీకు.' సమాధానం చెప్పలేదు.

'రేపొచ్చే ఆదివారం, బీచ్ రెడ్ శాండ్స్ దగ్గర వుంటాను. వస్తారు కదూ.'

## ఫిబ్రవరి 16

తను నాలుగ్గంటలకు బీచ్‌కి వెళ్ళింది. రామకృష్ణా బీచ్ ఎర్రమట్టి దిబ్బలమీద కూర్చుని కనిపించాడు. గబగబా వెళ్ళి అతని ఒళ్లో వాలిపోయింది అలా ఎంత సేపు గడిచిందో తెలీదు. ఎన్నో కబుర్లు. నవ్వులు. ముద్దులు.

## ఏప్రిల్ 1

రెన్నెళ్ళ తర్వాత ఇవాళ కలిసాడు.

"ఇవాళ నీకో విషయం చెప్పాలను కుంటున్నాను"

"చెప్పు" అన్నాడు.

"ఇలా.... ఔతుందని నే నమకోలేదు" అన్నది తను.

"డాక్టరు దగ్గరికెళ్దాం అన్నాడు శ్రీపతి.

ఇద్దరు డాక్టరు దగ్గరి కెళ్ళాం. ఆవిడ ఏవో పరీక్షలవీచేసి "కంగ్రాట్స్ .. మీ ఆవిడ కిప్పుడు మూడో నెల " అన్నది.

కించిత్తు ఆనందం.

బెంగగా, భయంగా తను శ్రీపతి వేపు చూసింది.

"నీ కొద్దు . " అన్నాడు.

"అయితే "

"తీసేసుకో.. " శ్రీపతి.

"వద్దు ఊహూం నేను కడుపు తీసుకోను మనం పెళ్ళిచేసుకుందాం.. అలాగేనా " శ్రీపతి చెయ్యిపట్టుకొని అడిగింది తను.

అతనేం మాట్లాడలేదు

* * *

గోడగడియారం చేసే శబ్దం తప్ప గదంతా నిశ్శబ్దంగా వుంది. గదిలో నైట్ బల్బ్ వెల్తురు తప్ప బైటంతా చీకటిగా వుంది ఆ గదిలో గోడవారగా వున్న టేబుల్మీద లైటుదగ్గర కుర్చీ మీద కూర్చుని, ఏదో రాస్తున్న చంప కళ్ళల్లో లేత తడి మసకమసకగా మెరుస్తోంది.

సగం వరకూ రాసిన వుత్తరం

"మన తప్పు ఫలితంగా నేను గర్భవతి నయ్యాను. నువ్వు కోరినట్లుగా నేను నా గర్భాన్ని తీసుకోలేను.... అలాగని చెడుతిరుగుళ్ళు తిరిగి ఎవడికో ఒక బిడ్డని కన్నాది అని అపవాదులతో నేన బ్రతుకుని ఈడ్చుకుని రాలేను . రేపు. నువ్వూ... నేను వుండీ లేక పుట్టిన బిడ్డ అనాధగా ఏ శరణాలయం లోనో, శిశువిహార్ లోనో బ్రతకడం నే నూహించలేను. నలుగురూ ఈ బిడ్డను చూసి జాలిపడ్డం నేను తల్చుకోలేను .. వీడు దిక్కుమాలిన వాడుగా పెరగడం కంటే, అసలు పుట్టకపోవడమే మంచిది అయినా . వూపిరిపోసిన నా చిన్నారిని చంపి నేను సుఖంగా జీవించలేను ఈ పాప వ్యభిచారం సహించలేను నా తప్పుకి ఇదే . శిక్ష . అందుకే "

టేబుల్ మీదున్న ఫోటో వేపు చూసింది చంప.

ఒక్కసారి గడిచిన ఆర్నెల్ల జ్ఞాపకాలూ జ్ఞాపకానికొచ్చాయి. టేబుల్ మీదున్న ఫోటోని చూడడానికి ఇష్టంలేక టేబుల్ లైటు ఆపేసి భారంగా మంచంమీద వోర్లాపడిపోయింది.

చీకట్లో రెండు గంటల శబ్దం ఆ అమ్మాయి గుండెలమీద గుద్దినట్టుగా ఉలిక్కిపడింది. గబగబా లేచి టేబుల్ సొరుగు తీసి స్లీపింగ్ టేబ్లెట్స్ . ఒకటి .. రెండు. మూడు .. నాలుగు . ఐదు

టేబిల్ అనుకుని వున్న గోడమీద గాలికి వూగుతూ పిల్లల బొమ్మల కేలండర్.